మాటలందు తీపి మనసున చేదుంచ
మంచి కాదు మీకు మచ్చరంబు
మచ్చరంబు లేని మనుజుడే మనుజుడు
వినుడు భారతీయ వీరసుతుడ

జిహ్వాగ్రే వసతే లక్ష్మీ జిహ్వాగ్రే మిత్ర బాంధవ
జిహ్వాగ్రే బంధన ప్రాప్తి జిహ్వాగ్రే మరణం ధ్రువమ్.

ప్రేమస్వరూపులైన విద్యార్థులారా!

మనిషి యొక్క మాటనే పెన్నిధి. మనిషి యొక్క మాటయే మిత్రబంధుత్వము. మాట యొక్క మాధుర్యమే మనిషికి సర్వము. బంధమోక్షములకు లేక బంధ మరణమునకు మాటనే మూలకారణం. మంచి మాటను, మధురమైన మాటను, సత్యమైన మాటను మనం వినియోగించినప్పుడు మన జీవితము సుఖశాంతులతో వర్ధిల్లుతుంది. 'అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రతి హితం బ్రూయాత్' ఈ సత్యము కూడ [illegible] ఉద్వేగముగా లేక ప్రీతితో హితముతో మితముతో మనము సత్యాన్ని వెలిబుచ్చాలి.

ప్రేమస్వరూపులైన విద్యార్థులారా!

ఈనాడు ప్రపంచములో మానవులు అనుభవించే దుఃఖమునకు మూల కారణమేమిటో [illegible] కూడను గుర్తించటం అత్యవసరము. మానవుడు తన స్వరూపమును మరచి ఇంద్రియ మనో [illegible]త్వంతో కూడిన దేహమే తానని విశ్వసించి ఆ దేహ సంరక్షణార్థై అనేకవిధముల పాటుపడటమే ఈ దుఃఖమునకు మూలకారణము. దేహమే తానని దేహాత్మ భావాన్ని వరించి తాదాత్మ్యము పొంది తద్వారా [illegible]స్వరూపమైన ఆత్మతత్వాన్ని విస్మరిస్తున్నాడు. 'పితాహం లోకస్య చరాచరస్య' అని. అనగా ఈ చరాచర ప్రపంచమునకంతా భగవంతుడే పితృస్థానములో వుంటున్నాడు. ఇతనినే భగవంతుడు అంటారు. ఇత[illegible]చైతన్యమే సర్వమానవులందు ప్రవేశించి ఆ చైతన్యశక్తి ద్వారా సమస్త కార్యములు జరిపించుచున్నాడు. [illegible]యందున్న వివిధ భాగములు ఏ విధముగా నడుస్తున్నది అనేది కరెంటు మీద ఆధారపడి వున్నదనే [illegible] గుర్తించాలి. తలుపులు వేయటంగాని, హారను వేయటంగాని, వైర్లు తిరగటంగాని, బ్రేకులు పని చేయటం [illegible] కారు ప్రయాణం సలపటంగాని ఇవన్నీ ఆ కారులోవున్న కరెంటు యొక్క ప్రభావమే. ఆ బ్యాటరీ కరెంటు [illegible] ఇవి ఏ పనులు చేయలేవు. కనుకనే ఈ జగత్తుకంతా నాథుడు, జగత్తుకంతా అధిపతి, జగత్తుకంతా

మైన ప్రాణము అదే దివ్యమైన తత్త్వము. జ్ఞానమునకు శరీర యింద్రియములు మన బుద్ధులు మూలకారణము ఈ పవిత్రమైన ఆత్మజ్ఞానమునకు ఆత్మయే ఆధారము.

ఒక చిన్న ఉదాహరణము. ఎవరైనా మనము మీరెవరండి అని ప్రశ్నించినప్పుడు మనము వెంటనే పేర్లు ఎందుకో గలుగుతున్నాము. ఆ విధంగా వ్యక్తి, నేను రామయ్య, నేను కృష్ణయ్య, నేను పుల్లయ్య, నేను మల్లయ్య తన యొక్క శారీరక సంబంధమైన పేర్లను మనకు వాని స్వరూపకముగా అందిస్తున్నాడు. మనం కొంత లోతుకు దిగి వత్తిడి చేసి మీరెవరు అని ప్రశ్నించినప్పుడు తిరిగి ఏవిధంగా జవాబు వస్తుంది నేను డాక్టరు, నేను లాయరు, నేను వ్యవసాయదారుడను, నేను వ్యాపారస్తుడను అని జవాబు వస్తుంది. ఇదే జవాబు కూడను తృప్తిగా లేదు. ఇంకా లోతుకు దిగి ప్రశ్నించినప్పుడు ఆయన చెప్తాడు నేను ఇండియన్, నేను అమెరికన్, నేను రష్యన్, నేను ఇటాలియన్. అని యీ విధముగా దేశాన్ని గురించి తనయొక్క తాను వెలిబుచ్చుకుంటాడు. మానవుడు తనను తాను పరిచయము చేసుకోటానికి పేర్లు కాదు తన యొక్క వృత్తులు కాదు, తన యొక్క దేశము కాదు. ఇవి తల్లి తండ్రులు పెట్టిన పేర్లు. ఈ పేర్లు పెట్టినవే గానీ శాశ్వతమైనవి కాదు కదా! ఇంక వృత్తులు. తనకు తాను సంకల్పించుకొని ప్రవేశించినవే గాని అవి శాశ్వతమైనవి కాదు ఇంక దేశము. తన దేహము పుట్టిన స్థానము పురస్కరించుకొని తాను ఆ దేశమును తనయొక్క పరిచయముగా గావించుకుంటున్నాడు. దేహము నీటి బుడగ, వృత్తులు కదలిపోయే మేఘములు. దేశములు మార్పు చెందునవి. నిత్య సత్య తత్త్వమైన ఆత్మ తత్త్వమే తనయొక్క రూపంగా వుండేది. కనుక మీరెవరండి అని అడిగినప్పుడు నేను ఆత్మ అనే శాశ్వతమైన సత్యమైన నిత్యమైన ఆనంద తత్త్వాన్ని మనము పరిచయము గావించుకోవాలి.

మనము ఒక కుటీరములో వుండినప్పుడు ఓయీ కుటీరము అని ఎవరైనా చెప్పగలరా! ఇది నా కుటీరము అంటారుగాని కుటీరమే నేనని చెప్పడు. కనుక 'దేహో దేవాలయ ప్రోక్తో జీవో దేవ స్సనాతనః' ఆత్మ యొక్క కుటీరము యీ దేహము. మీరెవరండి అంటే కుటీరము పేరు చెప్పటము ఎంత హాస్యాస్పదము. కారులో ఒకడు డ్రైవు చేసుకుంటూ పోతూ వుంటాడు. కారు డ్రైవు చేసుకొని పోయినంత మాత్రమున కారు తానే కాదు। డ్రైవరు పేరు కారు పేరు. డ్రైవరు యీ కారును డ్రైవు చేస్తున్నాడు. అదేవిధముగనే దేహము ఒక రథము వంటిది. ఆత్మస్వరూపుడైన నిత్య చైతన్యమూర్తి దీనిని డ్రైవ్ చేస్తున్నాడు. నీవు కారు పేరు చెప్పుతున్నావు గాని నీ డ్రైవరు అయిన నీ సత్య నిత్యమైన పరిచయమును నీవు చేసుకోలేక పోతున్నావు. ఇది కేవలము ప్రాపంచిక సంబంధమైన వ్యవహారము నందు మన జీవితము గడపటం చేత యీ విధమైన జవాబులు సహజంగా వుంటాయి. ప్రాకృతమైన జీవితమునకు శరీరము, యింద్రియములు, మనస్సు, బుద్ధి యివి నాలుగు మాత్రమే ప్రధానమైన 'టైర్లు'గా వుంటాయి. కాని ఆత్మజ్ఞానమునకు యివి కాదు ఆధారము.

ఈ ఆత్మనే బ్రహ్మ అని పిలుస్తూ వచ్చారు. ఈ బ్రహ్మనే నేను అని తెలుపుతూ వచ్చారు. దీనినే

నికి అని చెప్పుతూ వచ్చారు. దీనినే హృదయమని కూడను చెప్పుతూ వచ్చారు. హృదయము, నేను, దేవుడు, అహం ఇవన్నీ ఆత్మయొక్క పర్యాయ పదములు. కనుక ఆత్మ అనేది సర్వమానవులందు అగోచరంగా అంతర్భూతంగా గుప్తముగా వుంటున్నది.

మానవుని వ్యక్తి, వక్తి అని పిలుస్తూ వచ్చారు. అవ్యక్తముగా వుండిన దానిని వ్యక్తపరిచేవాడు వ్యక్తి అని. ఏది అవ్యక్తముగా వుంది. అదియే చైతన్య తత్వము. మానవుని యందు సర్వకాల సర్వావస్థల యందు ఈ దివ్యత్వమైన శక్తి జీవితమును నడుపుతూ వస్తున్నది. ఈ సత్యాన్ని ప్రతివ్యక్తి గుర్తించలేకపోవటం చేతనే సమస్త దుఃఖములకు గురౌతున్నాడు. దేహమునకు, ఇంద్రియములకు, మనస్సుకు, బుద్ధికి ఏవిధమైన అనానుకూలములు జరిగినప్పటికి మానవుడు దుఃఖిస్తున్నాడు. శరీరమునకు వ్యాధి వస్తే మానవుడు దుఃఖిస్తాడు. మానసికముగా కొన్ని disappointments వస్తే దుఃఖిస్తాడు. బుద్ధి రీతి లోపల సరియైన నిర్ణయము చేయలేకపోయినప్పుడు దుఃఖిస్తాడు. శరీరము లోని ఇంద్రియములు సరైన రీతిలో లేనప్పుడు దుఃఖిస్తాడు. కనుక ఈ దుఃఖమునకు కారణము దేహమనో ఇంద్రియ బుద్ధులే. దుఃఖము మానవుని యొక్క స్వభావము కాదు.

ఇది తన యొక్క స్వభావమే అయితే దీనిని పోగొట్టుకోటానికి వీలు లేదు. స్వభావమే కోల్పోతే స్వరూపము కూడా కోల్పోతుంది. ఒక చిన్న ఉదాహరణము. బెల్లము వుంది. దానికి స్వభావము తీపి. ఆ యొక్క స్వభావమైన తీపి కోల్పోతే అది బెల్లమే కాదు. అదే రీతిగా మానవునకు దుఃఖమే స్వభావమవుతే ఆ దుఃఖము పోతే మానవత్వమే వుండదు. కనుక దుఃఖము మానవుని యొక్క స్వభావము కాదు. ఆనందమే మానవుని యొక్క స్వభావము. మన స్వభావాన్ని మనము మరచి అస్వభావమైన దేహతత్వాన్ని విశ్వసించి మనము అనేక దుఃఖములకు గురౌతున్నాము. అన్నింటికి ఆధారమైనది ఒకటి వున్నది. అదే గుప్తమైనది. రూపరహితమైనది. చైతన్యస్వరూపమైనది. దీనినే 'నిర్గుణం నిరంజనం సనాతనం నికేతనం నిత్య శుద్ధ బుద్ధ ముక్త నిర్మలస్వరూపిణం'. అన్నారు. కనుక ఈ శాశ్వతమైన సత్యమైన నిత్యమైన తత్వము మానవుని యందుండి అదియే అన్ని కార్యములను చేయించుచున్నది. కాని మానవుడు ఇట్టి పవిత్రమైన సత్యమును గుర్తించుకొనలేక అన్నీ తానే చేస్తున్నట్లు, తానే అనుభవిస్తున్నట్లు, తానే ఇతరులకు అందిస్తున్నట్లు కర్తృత్వమునకు గురౌతున్నాడు. మానవుని ప్రయత్నము చేత ఇవన్నీ జరుగుతున్నవనే భావము సరియైనది కాదు. మానవుని ప్రయత్నము ఎంతవరకు? ప్రాకృతమైన జీవితములో తన యొక్క ప్రయత్నములు కొంతవరకు మాత్రమే సమకూరుస్తుంది. ఇప్పుడు మానవుని గుండె ఆడటానికి మానవుడు ఏ ప్రయత్నము చేస్తున్నాడు? దీనికి ఏ ప్రయత్నము చేయనక్కరలేదు. దానికి సహజము. దేహములో వుండిన రక్తం దేహము సర్వత్రా సరఫరా జరుగుతూ వుంటున్నది. దీనికి ఏ ప్రయత్నము చేస్తున్నాడు మానవుడు.? ఇది దీనికి సహజము. మానవుడు ఎన్ని విధములైన పనులు చేస్తున్నప్పటికి ఉచ్ఛ్వాస నిశ్వాసములు నిరాటంకముగా జరుగుతూ వున్నది. దీనికి మానవుడు ఏ ప్రయత్నము చేస్తున్నాడు? దుఃఖములో వుండినా, ఆనందములో వుండినా

మేలొని వుండినా నిద్రిస్తూ వుండినా, జాగ్రత్ స్వప్న సుషుప్తులందు కూడను ఉచ్ఛ్వాస నిశ్వాసములు సహజంగా జరిగి పోతున్నాయి. దీనికి మానవుడు ఏ ప్రయత్నము చేస్తున్నాడు? మనము భుజించిన ఆహారమును మన ఉదరములో చక్కగా జీర్ణింప జేసి దాని రసమును సర్వాంగములకు సప్లై జరుగుతున్నది. దీనికి మనము ఏ ప్రయత్నము చేస్తున్నాము? కనుక కొన్ని మానవుని ప్రయత్నము యేమాత్రము లేకపోయినప్పటికిని సహజముగా జరిగేవి జరిగిపోతున్నాయి. ఇదే దైవ దృష్టి. మానవుడు ఎన్ని చేసినప్పటికిని ఫలించనివి ఎన్ని వుంటున్నాయి. నేను నూరు సంవత్సరములు బ్రతకాలని తాను ప్రయత్నం చేస్తే బ్రతక గలడా! మరి వాని ప్రయత్నం ఎక్కడ సఫలమవుతున్నది. నేను యిప్పటికిప్పటికే చావాలనుకుంటే చస్తున్నాడా? కనుక జనన మరణములు గాని క్షీణాభివృద్ధులు గాని, జయాపజయములు గాని అన్నీ కూడను కేవలము మానవుడు ప్రయత్నము మాత్రమే. దాని ఫలితము భగవంతుని యొక్క తత్వము.

(3) అందరూ యీ జగత్తునందు పాత్రధారులే. ఈ విశ్వనాటక రంగమునందు సూత్రధారి ఒక్కడే భగవంతుడు. ఆ విశ్వాసమును మనము అభివృద్ధి పరచుకున్నప్పుడే యీనాడు లోకములో జరుగుతున్న అశాంతులకు భయమునకు, కష్టములకు, విచారములకు మనము యేమాత్రము వెరువము. ఇట్టి దృఢమైన విశ్వాసమును యువకులు అభివృద్ధి పరచుకోవాలి. ఆత్మవిశ్వాసము కలిగివుండాలి. ఆ self confidence వుండినప్పుడే self satisfaction వస్తుంది. ఈ self satisfaction వచ్చినప్పుడే self sacrifice చేస్తాడు. self sacrifice చేసినప్పుడే self realisation వస్తుంది. realisation అంటే ఏమిటి? తనను తాను గుర్తించుకోటమే. తానెవరు అనే విషయాన్ని గుర్తించుకొని నేను ఆత్మస్వరూపుడను. ఈ శరీర యింద్రియ మనో బుద్ధులు passing clouds. కదలిపోయే మేఘాలు. ఇలాంటి దానిని మనము ఆధారము చేసుకొని నిత్య సత్యమైన, సూర్యప్రకాశముతో వెలుగుతున్న దివ్యత్వమును మనము విస్మరిస్తున్నాము.

ఒక అమాయకుడైన పల్లె మనిషి ఏదో వూరికి ప్రయాణమవుతూ కొత్తగా ఒక రైలులో ఎక్కాడు. అనేక పెట్టెలతో కూడి వుంటున్నది యీ రైలు. వందలాది ప్రజలంతా రైలులో కూర్చుంటున్నారు. చాలా పెద్ద పెట్టెలు. అంతా తీసుకొని పోతున్నారు. ఇతను కూడా ఒక bag ఒక మూట తీసుకున్నాడు. ఈ అందరితో బాటు తాను కూడా అందులో ప్రవేశించాడు. చూచాడు పాపం! అయ్యో ఈ ట్రైను లోపల యింతమంది కూర్చున్నారే యింత సామాను వుంటుండాదే పాపం ట్రైనుకి ఎంత బరువో యేమిటో అనుకున్నాడు. అప్పుడు నేనైనా కొంతవరకు తగ్గించితే మంచిదని తను కూర్చున్నవాడు తన bag తన మూటను తలపైన పెట్టుకు కూర్చున్నాడు. ప్రక్కన ఒక తెలివిగలవాడు చెప్పాడు ఓ పిచ్చిమనిషి! నీ తలపైన ఎందుకు పెట్టుకున్నావు ప్రక్కన పెట్టివేయ కూడదా అన్నాడు. రైలుకు కొంచెము తక్కువ బరువు యివ్వాలని పెట్టుకున్నానన్నాడు. 'పిచ్చివాడా! నిన్ను నీ మూటను మోసేది రైలు. అంతేకాదు నీ మూటను నీవు మోయటం కాదు. ఈ మూటను నిన్ను కూడను మోస్తున్నది రైలు. ఇంత అజ్ఞానముగా వుంటున్నా

డని అతనికి బుద్ధి చెప్పాడుట.

అదే విధముగనే యీనాటి మానవుడు సర్వమునకు నాథుడైన భగవంతుడు యీ జగత్తునే పరిపాల
న చేస్తూ మోస్తూ వుండినప్పుడు నీయొక్క బాధ్యత ఏమియుండాది అక్కడ. మార్గ మధ్యములో ఒక పెద్ద వృక్షము వుం
టున్నది. దారిలో ప్రయాణము చేసే ఒకతను ఆవృక్ష ఛాయలో కూర్చుని కొంతసేపు తనశ్రమను తీర్చుకున్నాడు. ఆనం
దమును అనుభవించాడు. ఆసమయములో వృక్షము యిది నేను నాకొమ్మలు నాఛాయ నాఛాయ క్రింద కూర్చొని
నా సుఖమును అనుభవిస్తున్నాడని ఆవృక్షము యేమాత్రము అభిమానమునకుగాని అహంకారమునకు గాని యింక
విధ మైన దీనికి గాని చోటివ్వదు. ఇతే మానవుని యందు మానవుని దేహమే ఒక వృక్షము. ఈ వృక్ష ఛాయను
భార్య, తల్లి, బిడ్డ యీ విధముగా అందరు దీనియొక్క ఛాయలో వుంటున్నారు. కానీ మానవుడు యిది నాభార్య బి
డ్డలు నాతల్లి తండ్రి అని అభిమానము చేత వారి బాధ్యత నంతా తాను మోసినట్లుగా భావిస్తూ వుంటాడు. కనుక
యీ మానవునికి వృక్షమునకు పోల్చుకుంటే వృక్షము ఎంత త్యాగి. ఈ మానవుడు తేని పోని బాధ్యతనంతా తలపైన
వేసుకొని తన కర్తవ్యమును నిర్వర్తించవలసినదే గాని అభిమాన మమకారముల చేత కట్టుబడరాదు. నీ కర్తవ్యము
ను నీవు నిర్వర్తించు. అంతేగాని నీవు అనవసరముగా దానిని తలలో చేర్చుకొని తద్వారా నీవు విచారమునకు గురి
కావద్దు. ఈ worries కంతా ఏమిటి కారణము? what is the shape of worry? It is mental creatio
n. మానసిక సంబంధమైన సంకల్పాలు వృత్తులే. నీకు నీవు పుట్టించుకుంటున్నావు. పుట్టక మునుపు నీ కొడు
కు ఎవరు? పెండ్లి చేసుకొనక పూర్వము నీ భార్య ఎవరు? ఇవన్నీ మధ్యలో కదలిపోయే మేఘములే. ఇతే వుండినంత
వరకు నీకర్తవ్యము నీవు చేయాలి. do your duty sincerely. యిది మనయొక్క యిది. ఉపనిషత్తులు కూడ
మూడు ద కారములను గురించి చెప్పాయి. Discipline, Devotion, Duty. విద్యార్థులకు యీనాడు discipline
అత్యవసరము. ఈ discipline అనేది ఒక విద్యాసంస్థకు సంబంధించినదిగా భావించరాదు. ఈక్రమశిక్షణ
మన జీవితమంతా నీడవలె వుండేటువంటిది. హాస్టలులో వుండినంతవరకు లేక కాలేజిలో చదివినంత వర
కు మాత్రమే discipline కాదు. నీ నీడను నీవు యేరీతిగా తప్పించి పోతావో ఆవిధముగా యీ discipline
ను నీవు తప్పించుకోటానికి వీలులేదు. నీవు మార్కెట్టుకు వెళ్లు, బజారులో నడు, సినిమాకుపో యింకెక్కడకైనా
నీ వెక్కడకు పోయినా నీ discipline నీ disciplineగా వుండాలి. సహాని చెప్పేదు మన విద్యార్థి రక్షణకు
కాలు వారు ఏదేదో అన్నివిధాల అందిస్తే ఆపిల్లవాడు అంగీకరించక తన discipline తాను కాపాడుకున్నాడు
దానికి ఒక పవిత్రమైన discrimination చెయ్యాలి. ఆ discrimination individual
discrimination కాదు. సమిష్టి స్వరూపమైన discrimination మనం చెయ్యాలి. అప్పుడే నీకు నాకు యితరులకు
కూడ సరియైన జవాబుగా వుంటుంది. నీదోషాన్ని నీవు కప్పిపుచ్చుకునే నిమిత్తము యిది రైటు అని నీ discrimi-
nationలో నీవు వాదిస్తే కేవలము సత్యము కాదు. అదే తప్పు యింకొకరు చేసినప్పుడు దానిని నీవు వేలు చూపు

టావు. అది నీవు చూసినప్పుడు నీవు కప్పిపుచ్చుకుంటావు. ఇది సరియైన discrimination కాదు. ఎవరు నిన్ను ఏవిధముగా గౌరవించాలని నీవు ఆశిస్తున్నావో ఆవిధముగా నీవు మొదలు యితరులను గౌరవించు. నిన్ను ఏరీతిగా వారు భావించాలని నీవు తలుస్తావో నీవు మొట్టమొదట ఆరీతిగా తలంచు. ఈ విధమైన పవిత్రమైన భావాలు విద్యార్థులు అనుసరించటం చేత భవిష్యత్తులో భారత దేశము యొక్క కీర్తి, పవిత్రత, చరిత్ర ఎంతైనా అభివృద్ధి కాగలదు.

మానవత్వములో కర్మసిద్ధాంతము కూడా వుంటున్నది. ఈ కర్మ దేనికి తగిన ఫలితములను అది అందిస్తూ వుంటుంది. కర్మ అనేది ఒక పరిశుద్ధమైన అద్దము వంటిది. నీరూపము ఏరీతిగా వుందో దానిని ఆ అద్దము చూపిస్తుంది. అది చూపించినంత మాత్రమున నీలో వుండిన దోషమును నీవు కప్పిపుచ్చుకొనే నిమిత్తము అద్దమును పగలగొడతావా? నీవు చేసిన ప్రతిక్రియకు తగిన ఫలితాన్ని యీ జగత్తు అందిస్తుంది. ఈ జగత్తు ఒక అద్దము వంటిది.

విద్యార్థులారా! మీరు అద్దము ముందు నిల్చొని నమస్కారం అంటే నీ నమస్కారం తిరిగి నీకు వాపసు వస్తుంది. నీవు అద్దములోనున్న ప్రతిబింబాన్ని దండించటానికి పోతే అది నిన్ను దండిస్తుంది. కనుక జీవితమంతా reflection, reaction, resound. నీవు పలికిన పలుకులే నీకు వెనుకకు తిరుగుతాయి. నీవు చేసిన పనులే నీకు తగిన తత్ఫలితాన్ని అందిస్తాయి. అదే reaction. నీవు యితరులను దూషించిన వాక్కులు తిరిగి నిన్నే దూషిస్తాయి. అదే resound. ఈ సత్యాన్ని విద్యార్థులు చక్కగా గుర్తించాలి. నిజముగా విచారణ చేస్తే మానవునిలో దివ్యమైన ఒక శక్తి వున్నది. తిరిగి ప్రక్కనే దానికి విరుద్ధమైన శక్తి కూడా వుంటుంది. కనుక action, reaction వుంటుంటాయి.

ఈ ప్రపంచమంతా ద్వైత స్వరూపము. కనుకనే ఒక్కొక్క సమయంలో వాడు గుడ్డివాడుగా మారిపోతుంటాడు. ఎంత తెలివితేటలు వుండినప్పటికి ఒక్కొక్క సమయంలో అవన్నీ మందమతిగా మారుస్తుంటాయి. కనుకనే a man with dual mind is half blind. దీనికి కారణమేమిటి? మానవుని యందు సత్వరజ తమో గుణములు మూడు వుంటున్నాయి. ఇదే యిక్కడ రజస్సునకు ఒక దుర్మార్గుడైన రాక్షసుడు కొడుకుగా పుట్టాడు. అతనే రాగము. అదే కోరిక. అదే కామము. ఈ రాగమనే కొడుకు రజోగుణమునకు పుట్టిన వాడు. తమోగుణమునకు ద్వేషము అనే మరొక రాక్షసుడు పుట్టాడు. ఈ రాగద్వేషములు రాక్షసాంశములుగా వుండటం చేత మానవుని యందు ప్రవేశించి అతని యొక్క ఆత్మజ్ఞానమనే ధనాన్ని అపహరిస్తున్నారు. అన్నింటికంటె ముందు ప్రవేశించేవాడు యీ రాగమే. ఈ రాక్షస చర్యలను మానవుడు అరికట్టాలంటే యీ రాగద్వేషములను కొంతవరకు నిగ్రహించాలి. ఈనాటి మానవుడు ఏమిచేసినా ఒక విరుద్ధమైన రీతిలో చేస్తున్నాడు. అది ప్రాకృతికముగా మనకు సరిగా తోస్తుంది. కాని ఆధ్యాత్మిక దృక్పథంలో మనం చూసిన

ఇది పూర్తి విరుద్ధమై పోతుంది. చిన్న ఉదాహరణ. ఒకడు ఒక వ్యక్తిని చంపినాడు. ఇది క్రమక్రమేణా హైకోర్టు వరకు పోయింది. సుప్రీం కోర్టుకూ పోయింది. ఈ సుప్రీం కోర్టులో యితనికి ఉరిశిక్ష విధించాలని నిర్ణయించారు. ఇది ఆధ్యాత్మిక మార్గములో విరుద్ధమైనది. తప్పుచేసినది ఒకరు. శిక్ష అనుభవించేది మరొకరు. ఇది ఆధ్యాత్మికమునకు చాలా విరుద్ధముగా వుంటుంది. ఇప్పుడు మీరు యోచన చేస్తే యీ మనిషిని చంపినది ఎవరు? ఇతని డబ్బు దొంగతనం చేసినది ఎవరు? వారిని హింసించినది ఎవరు? అని విచారణ చేస్తే శారీరకమైన రూపనామములు మాత్రమే మనమీనాడు గమనించి అతనికి తగిన శిక్షను అందిస్తున్నాము. ఒక మనిషిని చంపినది యీ దేహం కాదు. ఒకరి సొత్తును అపహరించినది యీ దేహం కాదు. వీటిని పురిగొల్పినది మైండ్. కనుక అనాచారములు, అసత్యములు, అన్యాయములకు మూలకారణము యీ మైండే. కాని మనస్సు చెప్పినట్లుగా దేహము నడుస్తూ వుంటుంది. మనసే నీవు అక్కడకు పోయి యీ కత్తి వేసుకొని కొట్టు అని సంకల్పము చేయకపోతే యీ దేహము అక్కడకు నడవలేదు. కత్తి తీసుకోలేదు వానిని కొట్టలేదు. ఈ విధమైన అన్యాయ అక్రమ అనాచారములకంతా మూలకారణం మైండే. కాని యీనాడు మనం mind కి punishment యివ్వటంలేదు. body కి punishment యిస్తున్నాము. అదే మనలో వున్న తప్పు. ఆ discrimination చక్కగా చేయాలి. మనసా! నీ యొక్క యిష్టమును నేను అనుసరించను. బుద్ధితో సంప్రదించి ఏది న్యాయమో అది చేస్తాను. అని మనసుకు బుద్ధి చెప్పాలి. ఈ విధమైన చర్యలు యీనాటి విద్యార్థులలో ఏమాత్రము కనుపించకపోవటం చేతనే సమస్త దుఃఖములకు మూలకారణమైంది.

ఈనాడు విద్యావిధానము పెడమార్గం పట్టటం చేత అన్ని రంగములందు ఒక విధమైన అశాంతి పెరిగిపోతోంది. ఇప్పుడొక బ్యాంకులో పని చేయాలనుకుంటాము. వ్యాపారం చేయాలనుకుంటాము. ఫ్యాక్టరీలో పని చేయాలనుకుంటాం. ఇవన్నీ దేనిపైన ఆధారపడి వుంటుంది? మానవుని యొక్క నిత్యజీవితమంతా చదువుపైననే ఆధారపడి వుంటుంది. ఈ విద్యావిధానం లేకపోతే ఫ్యాక్టరీలు సరిగా జరగవు. బ్యాంకులు సరిగా వుండవు. ఇంకే విధమైన ఉద్యోగాలు సరిగా వుండవు. దీనిని తెలుగులో చెప్తారు 'కోడలు నలుపైతే కులమంతా నలుపే'. అని. కోడలు నలుపైతే ఆవంశమంతా నలుపై పోతుందిట. మన విద్యావిధానమే daughter-in-law. ఈ daughter in law సరియైన స్థితిలో వుంటే అన్ని రంగములకు నైతిక, భౌతిక, ఆధ్యాత్మిక, ధార్మిక, వైజ్ఞానిక రాజకీయ రంగములు కూడను సుక్షేమంగా వుంటాయి. మనము యీనాడు ఎవరు దోషి ఎవరు నిర్దోషి అని మనం చక్కగా విచారించాలి. కొంతమంది తెలియక తప్పులు చేస్తారు. కొన్ని పాపములు సలుపుతారు. జగత్తునకు భయపడతారు. సమాజమునకు వెరుస్తారు. వెరచి ఆత్మహత్య చేసుకుంటారు. ఇది చాలా ప్రమాదము. చాలా చెడ్డది. నీవు చేసిన దోషములకంతా మనస్సు కారణం. ఆ మనస్సును శిక్షించకుండా దేహాన్ని శిక్షించటం ఎంతవరకు న్యాయం? ఇది ధర్మవిరుద్ధము కూడా. కనుక ఒకరు తప్పు చేయటం యింకొకరికి

శిక్ష ఇవ్వటం. ఇలాంటివి మానవుని హృదయాలలో ప్రవేశించరాదు. విద్యార్థులలో అంతకంటె ప్రవేశించరాదు. ఈ దోషానికి మనస్సే కారణమని మనసును శిక్షించటానికి తగిన కృషి చేయాలి. ఇది తప్పు అని భావించి నప్పుడు ఆ తప్పును చేయకుండా వుండటానికి ప్రయత్నించాలి. అలా కాకుండా తప్పు చేయటం, పశ్చాత్తాప పడటం + - + - + - = 0 ఏమీ లేదు అక్కడ.

4 కనుక ఈనాడు ఈ లోకమందు ఏ అన్యాయములు ఏ అక్రమములు అనాచారములు జరుగుచున్నప్పటికి వి దీనికంతకు మనస్సే కారణం. కనుకనే 'మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః'. బంధమునకు మోక్షమునకు మనస్సే మూలకారణము. ఈనాడు మనస్సు ప్రాకృతమైన దృష్టిలో నుంచి పరతత్త్వమైన దానిపైన మరల్చాలి. మీకు అనేక పర్యాయములు చెప్పాను. ఒక తాళము వుంటుంది. Lock ఒక key వుంటుంది. ఆ Lock లో key పెట్టి right side turn చేయండి open అవుతుంది. Left side turn చేయండి Lock అవుతుంది. Same Lock same key. Lock and opening కి ఒకే కారణము. హృదయమే మన Lock. మన మనస్సే key. దానిని world side turn చేస్తే బంధన. దైవము వైపు turn చేస్తే అదే freedom. అదే మోక్షము. కనుక మనము ఏ క్రియలు చేసినప్పటికి work will be transformed into worship. అన్నీ ఈ దేహము ద్వారా భగవంతుడు చేస్తున్నాడనుకో. సర్వ కర్మ భగవత్ప్రీత్యర్థమని చేయాలి. దేహము, ఇంద్రియములు, మనసు, బుద్ధి పనిముట్లు. ఈ పనిముట్లలో తాను అన్నిరకములుగాను పని చేస్తున్నాడు.

విద్యార్థులారా! ఒక్కొక్క సమయము లోపల మనసు ఉద్రేగంగా పోతూ వుంటుంది. ఆ ఉద్రేగము యొక్క speed వల్ల అస్తవ్యస్తమై పోతుంది. ఆ టైము లోపల మనస్సును ఎట్లుంటే అట్లా మార్చుకో కూడదు. నిర్ణయాలకు రాకూడదు. శాంతముగా కూర్చో. భగవచ్చింతన చేయి. లేక ఆ విషయముపైన తర్కము చేస్తూ పో. ఇది రైటా, రాంగా అని విచారణ చేస్తూ పో. నీవు తలంచినది మంచిదా చెడ్డదా అని విచారణ చేసే లోపల ఈ thoughts లో మార్పు వచ్చేస్తుంది. కేవలము thoughts వచ్చిన తక్షణమే నీవు body లో దానిని అనుసరించ కూడదు. నీవు మనసులో విచారణ చేయి. దేహమును ఒక ప్రక్కన కూర్చో బెట్టు. ఈ మనస్సు దేహము రెండూ చేరినప్పుడు నెగిటివ్, పాజిటివ్ రెండూ చేరినట్లుగా అక్కడ ఒక work ముగుస్తుంది. కనుక మనం work లో ప్రవేశించ కూడదు. చక్కగా విచారణ చేయాలి. టైము తీసుకో. ఈ విధముగా విద్యార్థుల యొక్క హృదయాలు bumps, jumps గా వుండ కూడదు. చంచలంగా వుంటుండ కూడదు. అనేక పర్యాయములు చెప్పాను. Study for steady. మనము చదివే చదువు steady కోసంగాని వేరు దాని కోసం కాదు. అది నిజమైన విద్యార్థి యొక్క స్థిర చిత్తము. విద్యార్థులు చక్కగా విద్యను నేర్చి తద్వారా discipline కూడను మనము అభివృద్ధి పరచుకొని తద్వారా devotion కూడా మనం

develop చేసుకొని dutyగా మన కర్తవ్యమును నిర్వర్తించాలి. అన్నింటికి ఆత్మతత్వమనేది ఒకటి వుండాలి. ఏదో మనం చేస్తున్నాం చేస్తున్నాం అంటె కాదు. మూర్ఖత్వమునకు ఎవ్వరు కూడా యేమి చేయలేరు.

భుజబలంబున పెద్దపులుల చంపగవచ్చు
పాము కంఠము చక్కబట్టవచ్చు
బ్రహ్మరాక్షస కోట్ల పారద్రోలగ వచ్చు
మనుజుల రోగముల్ మాన్పవచ్చు
జిహ్వకిష్టముగాని చేదు మ్రింగగ వచ్చు
పదును ఖడ్గము చేత అదుమవచ్చు
కష్టమందుచు మహా కంపలో దూర వచ్చు
తిట్టుబోతుల నోళ్లు కట్టవచ్చు
కాని పుడమిలో మూర్ఖుల బోధ చేసి
సజ్జనుగ మార్చ నేరెంత చతురుడైన
ఇంతకన్నను వేరొద్ది ఎఱుక పరతు
సాధు సద్గుణ గణ్యులౌ విద్యార్థులారా!

కనుక రాగద్వేషములనేవి రజో తమోగుణ సంతతి అయినప్పుడు సాత్విక సంతతి కూడను మనలో చాలా ఉత్తమముగా వుంటున్నది. బలవత్తరమైనదిగా వుంటున్నది. సత్వగుణ సంపన్నమైనదే human quality. కామ క్రోధ లోభ మద మాత్సర్యములనేవి రజో,తమో గుణము యొక్క సంతతి. ఇవంతా రాక్షస గుణములు. ప్రేమ, సత్యము, దయ, త్యాగము, ఆనందము యివన్నీ మానవుని యొక్క qualities. ఇట్టి మానవతా గుణములను యీనాడు మనము విసర్జించి కేవలము రాక్షసగుణములను స్వీకరించి మానవత్వమునే మనము మరుగు చేస్తున్నాము.

(5) నీవు మానవుడు. రాక్షసుడు కాదు. అని నీవు చక్కగా విచారణ చేయాలి. I am man. I am man half right. I am not animal half right. I am man not animal అని మనము చక్కగా క్షుణ్ణముగా విచారణ చేయాలి. అప్పుడే నీవు మానవతా గుణములు అలవరచుకుంటావుగాని యీ రాక్షస గుణములు ప్రవేశించవు. animal qualities చాలా వరకు మేలు. దానికి మించి మరింత మితి మీరిపోతున్నది రాక్షస కృత్యములు. ఎవ్వరికి మనము అపకారము చేయరాదు. అదే మన భారతీయ చరిత్ర యందు 18 పురాణముల యొక్క సారము.

అష్టాదశ పురాణేషు వ్యాసస్య వచన ద్వయం
పరోపకారాయ పుణ్యాయ పాపాయ పరపీడనం.

help ever hurt never. ఈ రెండే మనం చూసుకోవాలి. విద్యార్థులు ఇలాంటి పవిత్రమైన భావాలు అభివృద్ధి పరచుకున్నప్పుడు దేశము ఎంతైనా నిత్యకళ్యాణ పచ్చని తోరణములతో కళకళలాడుతూ కిలకిల నవ్వుతుంది. మరందరు కూడను ఏకమత్యముతో ఆనందముతో సోదరుల వలె జీవిస్తూ సర్వుల యందు విశాలమైన ప్రేమను పెంచుకోవాలి. expansion of Love not contraction of Love మనము ఈ సంకుచితమైన ప్రేమను తీసుకోకూడదు. మరందరు brothers brothers అయినా యిదే నిజమైనటువంటిది. ఇదే ఉపనిషత్తులందు చెప్పినది. అనేకత్వములోని ఏకత్వము మనము అభివృద్ధి పరచాలి. unity in diversity. ఇంత మంది వుండినప్పటికి అందరియందు ఒకే తత్వము వున్నది. beings are many but breath is one. ఈ సత్యాన్ని గుర్తించాలి. మద్రాసు వారికి ఒకగాలి బొంబాయి వారికి యింకొక గాలి బెంగుళూరు వారికి ఒకగాలి పుట్టపర్తి వారికి యింకొక గాలి లేదు. వారి లోపలనుండి వచ్చేగాలి రావచ్చును కాని బయటగాలి మాత్రము అందరికి ఒకటిదే. దీనినే

nations are many but earth is one
stars are many but sky is one
jewels are many but gold is one

ఈ రకమైన దీనిని మనం బాల్యము నుండి చక్కగా మననం చేసుకుంటూ రావాలి.

6 అదే ఉపనిషత్తు చెప్పింది. 'ఏకోవశి సర్వభూతాంతరాత్మ' ఎని బల్బులు వున్నాయి చూడండి. ఇక్కడ అన్ని బల్బుల లోన కరెంటు ఒకటే వుంది. అదే రీతిగా యీ దేహాలంతా బల్బుల వంటివి. మనస్సనేది అందులో వున్న ప్రకాశము. ధీశక్తి అనేది ప్రసరిస్తూ వుంటున్నాది. కొత్త విద్యార్థులు వచ్చారు మరొకసారి జ్ఞాపకము చేస్తాను ఆ వెలుతురు రావాలంటే మనకు ఏది వుండాలి? మొదట బల్బు వుండాలి. ఈ బల్బు ఒకటి వుండినంత మాత్రమున చాలదే. బల్బుకు wire connection వుండాలి. ఈ వైరు వుండినంత మాత్రమున చాలదే. ఆ వైరులో కరెంటు వుండాలి. ఈ మూడూ చేరినప్పుడే ఆ ప్రకాశము మనకు దక్కుతుంది. చిక్కుతుంది. కనుక స్వామి యొక్క ఆశయాలలో సత్యధర్మ శాంతి ప్రేమ. ఈ సత్యమే కరెంటు. ఈ ధర్మమనే వైరు ద్వారా పోయి బల్బు అనే శాంతిలో ప్రవేశించి ప్రేమ అనే ప్రకాశము నందిస్తున్నది. అదే light. కనుక యీ నాల్గింటికి సన్నిహిత సంబంధ బాంధవ్యము చేయాలి. విద్యార్థులు ఉత్తమ చిత్తులే. కానీ మధ్యమధ్య యీ లోపల చేరిన యీ రాగద్వేషములనే రాక్షసులను పెడమార్గము పట్టిస్తూ వుంటుంది. వాళ్లను మనము హతమార్చాలంటే రాక్షసత్వము దూరము చేసుకోవాలంటే ఒక్కటే దీనికి ఆధారము. ప్రహ్లాదుడు హిరణ్యకశిపుని కుమారుడు. రాక్షస పుత్రుడు. కానీ 'ఓం నమో నారాయణాయ' నారాయణా ఆ

129079011

దివ్యమైన నామమే అతనిని దైవత్వముగా మార్చింది. కనుక యీ రాక్షసత్వమనే రాగ ద్వేషములను మనము హతమార్చాలంటే ప్రేమతో దివ్యమైన భావముతో నామస్మరణ చేయండి.

1990 జూలై 29వ తేదీ ఆదివారం ప్రశాంతినిలయం హాస్టలులో భగవాన్ బాబావారి దివ్యోపన్యాసం.